# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంచిక :02 సంపుటి :183 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 బుధవారం సెప్టెంబర్ 24 2025


## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష


2

ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం
ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం
ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు
సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు
అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై చర్చలో సిఎం చంద్రబాబు

అమరావతి,సెప్టెంబర్23( ):ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు.



## మేడారం సందర్శన..
# అభివృద్ధి పనులపై సమీక్ష

కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది
మేడారం చేసుకున్న పాపమేంది
ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే
కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్
జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి

2

ములుగు,సెప్టెంబర్23 ):
ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు.. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క -సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు.

## నల్గొండ లిల్లీపుట్‌ను ఓడిస్తాం:

- మంత్రి కోమటిరెడ్డి

-బీఆర్ఎస్ నాలుగు ముక్కలు అయిందన్న కోమటిరెడ్డి
-నల్గొండలో ఈసారి గెలుపు తమదేనని వ్యాఖ్య
-గ్రామీణ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని కీలక ప్రకటన


2

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

-స్థానిక ఎన్నికల ముందే కులగణన వివరాలు ప్రకటించాలన్న కవిత
- గ్రామ పంచాయతీల వారీగా వివరాలు వెల్లడించాల్సిందేనని డిమాండ్
-రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న కవిత


2

## ఎన్నికలకు సిద్ధంగా
# ఉండండి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి ఆధ్వర్యంలో మాజీ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడించాలని సూచించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎంతలా ఇబ్బంది పడుతున్నారో ప్రజలకు వివరించాలని సూచించారు.



## టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

-వచ్చే జూన్ నాటికి లబ్దిదారులకు ఇళ్ల అప్పగిస్తామన్న మంత్రి నారాయణ
-ప్రతి శనివారం పూర్తయిన ఇళ్లు లబ్దిదారులకు అప్పగింత
-వైసీపీ ఏకపక్షంగా 4.39 లక్షల ఇళ్లు రద్దు చేసిందన్న మంత్రి


2

# మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష

కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను

అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు. చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

# టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ గుడ్ న్యూస్ చెప్పారు. టిడ్కో ఇళ్లపై నిన్న శాసనసభలో జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానమిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 2,61,640 టిడ్కో ఇళ్ల నిర్మాణాలను వచ్చే సంవత్సరం జూన్ చివరినాటికి పూర్తి చేసి, మౌలిక సదుపాయాలు సహా లబ్ధిదారులకు అప్పగిస్తామని తెలిపారు.

ప్రతి శనివారం పూర్తయిన ఇళ్లు లబ్ధిదారులకు అప్పగింపు

"ప్రతి శనివారం పూర్తయిన ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగిస్తాం," అని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణ పనులపై విభాగాలు నిత్యం సమీక్షిస్తున్నాయని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం 4.39 లక్షల ఇళ్లను రద్దు చేసింది

"2014%-%2019 మధ్య ఏడులక్షల మంది పట్టణ ప్రజలకు ఇళ్ల అవసరాన్ని అంచనా వేశాం. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక, వాటిని 2.61 లక్షలకు కుదించి, 4.39 లక్షల ఇళ్లను ఏకపక్షంగా రద్దు చేసింది. 2019 మే నాటికి మేము 71,000 ఇళ్లను పూర్తిచేశాం. ఆ తర్వాత 1.75 లక్షల ఇళ్ల నిర్మాణాలు, మౌలిక సదుపాయాల పనులు పక్కనపెట్టబడ్డాయి," అని మంత్రి నారాయణ ఆరోపించారు.

నిధుల అవసరం రూ.7,280 కోట్లు

అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయటానికి గాను కాంట్రాక్టర్ల బకాయిలు, ఇతర మౌలిక సదుపాయాలతో కలిపి మొత్తం రూ.7,280 కోట్లు అవసరమని తెలిపారు. ఈ నిధులను వేర్వేరు మార్గాల్లో సమీకరించేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని మంత్రి నారాయణ వివరించారు.

ఇళ్లపై రంగుల వివాదం - టెక్నికల్ కమిటీ అభిప్రాయం

టిడ్కో ఇళ్లపై రంగుల అంశాన్ని మంత్రి నారాయణ ప్రస్తావిస్తూ .. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు నిర్మించినప్పుడు, పార్టీ రంగులు వేయకూడదని చంద్రబాబు స్పష్టంగా చెప్పారని, కానీ తర్వాత వైసీపీ ప్రభుత్వం ఆ పార్టీ రంగులు వేసిందన్నారు. అయితే ఆ రంగులు వేసేందుకు ఉత్తర్వులు లేకపోవడం వల్ల, వాటికి నిధులు మంజూరు చేయలేమని సాంకేతిక కమిటీ అభిప్రాయపడిందని తెలిపారు.

అయితే, ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. నాడు రంగులు వేయమని చెప్పిందే ప్రభుత్వమని, అధికారుల సూచన మేరకే రంగులు వేశారని, ఇప్పుడు నిధులు ఇవ్వనంటే ఎలా అని విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు

# నల్గొండ లిల్లీపుట్‌ను ఓడిస్తాం:

బీఆర్‌ఎస్ పార్టీ రాజకీయ భవిష్యత్తుపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ ఇప్పటికే నాలుగు ముక్కలైందని, అది మునిగిపోయిన పడవ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో నల్గొండ 'లిల్లీపుట్'ను కూడా ఓడించి తీరుతామని అన్నారు.నల్గొండ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ పని పూర్తిగా అయిపోయిందని, దాని గురించి ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని అన్నారు.

ఈ సందర్భంగా నల్గొండ నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన పలు హామీలు ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరిస్తామని కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు.నల్గొండ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆయన అన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికి ముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు.కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను తమకు అనుకూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించేలోపే కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె అన్నారు. "బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని కవిత తెలిపారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్‌ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కాగా, ఆమె మంగళవారం మంచిర్యాల జిల్లాలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కూడా ఆమె పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష

దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు.

ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు. డబ్ల్యుహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఏపీలో ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు- జీవితకాలం 70 ఏళ్లు అని వివరించారు.మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. ఏపీలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు.ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని వెల్లడించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో 100 శాతం సాధిస్తామని ఉద్ఘాటించారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు- ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించ బోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పటు-÷-నంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు.

దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు- జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉందని వివరించారు

# గ్రంథాలయాలను విద్యాలయాలుగా మార్చడమే మంత్రి లోకేష్ లక్ష్యం

-రాష్ట్ర గ్రంథాలయ బోర్డ్ డైరెక్టర్ మునస్వామి.

రామకుప్పం సెప్టెంబరు 23

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల లో గల గ్రంధాలలో ఆధునికరణ మరియు వసతుల కల్పన కోసం దాదాపు 150 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసి అన్ని గ్రంథాలయాలను విద్యా దేవాలయాలుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునుస్వామి పేర్కొన్నారూ. ప్రతి నియోజకవర్గంలోని సెంట్రల్ లైబ్రరీ ను ప్రపంచ స్థాయి లైబ్రరీగా మార్చడం కోసం 150 కోట్లు ఏమవుతుందని గ్రంథాలయాల అభివృద్ధికి శోభా డెవలపర్స్ వాళ్ళు 100 కోట్లు విరాళాలు ఇచ్చారన్నారు రానున్న 24 నెలల్లో అన్ని లైబ్రరీలను పూర్తిచేసి మంత్రి లోకేష్ గారు రాష్ట్రానికి కానుకగా ఇవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు అన్ని గ్రంథాలయాల్లో అవసరమైన పుస్తకాలు కొనగల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ చూపారని దాని కనుగొనుముగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామ సచివాలయంలో రీడింగ్ రూములు మరియు వసతుల్తో కూడిన సదుపాయాలు కల్పనాలకు మంత్రి నారా లోకేష్ మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను ఆధునీకరించి మంచి ముఖ్యమంత్రి ఆశయ సాధన కోసం మరియు మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశంతో రాష్ట్రంలో ప్రత్యేకంగా నిలవడానికి కృషి చేస్తున్నట్లు మునుస్వామి ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితులను ఆదుకోండి

**- నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి**

**- ఏపీ అసెంబ్లీ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

నారాయణ వనం సెప్టెంబర్ 23 )వివిధ ప్రమాదాల్లో హఠాత్తుగా ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాలు మూడవ రోజు అయిన మంగళవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ నియోజకవర్గం లోని సత్యవేడు మండలం, రాజుపాలెం లో ఇద్దరు విద్యార్థులు పిడుగు పడి మరణించారన్నారు.అలాగే వరదయ్యపాలెం మండలం కువ్వాకొల్లి గ్రామంలో ఓ ఎస్సీ అమ్మాయి అయిన ఇంటర్ విద్యార్థిని ఆవులు తొలుకుంటూ వెళ్లి కుంటలో పడి మృతి చెందారు, ముసలిపాలెం లో పెయింట్ కొడుతూ కరెంటు షాక్ తో ఓ యువకుడు మరణించాడు.ఇలాంటి వారికి హఠాత్తుగా చనిపోవడం వల్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు రాదు.ఇలాంటి హఠాత్తుగా మరణించినటువంటి పేదవారికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బాధితులను ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాను.గతంలో మరణిస్తే మట్టి ఖర్చులకు గాను రూ.10 వేలు నగదును ప్రభుత్వం ద్వారా ఇచ్చేవారని, అలాంటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.రిజర్వుడు నియోజకవర్గమైన సత్యవేడు పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దాదాపు 250 కంపెనీలు కలిగిన శ్రీసిటీ ఉంది.గతంలోనే నియోజక వర్గం మొత్తానికి స్థానికంగా ఆర్డీవో కార్యాలయం ఏర్పాటుకు విన్నవించామని, అయితే మూడు మండలాలకు సూల్లూరు పేట ఆర్డీవో కార్యాలయం, మరో నాలుగు మండలాలకు శ్రీ కాళహస్తి ఆర్డీవో కార్యాలయం లను కేటాయించి రెండుగా విభజించారని ఎమ్మెల్యే వాపోయారు.ప్రస్తుతం జరుగుతున్న జిల్లాల రూపాంతరత లో భాగంగా నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కలిపి స్థానికంగా(సత్యవేడు నియోజకవర్గంలో) ఒక ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఆపద్బాంధుడు గా పేరున్న ముఖ్యమంత్రి వివిధ ప్రమాదాల్లో హఠాత్తుగా ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విన్నవించారు



# కుప్పంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష సెంటర్.

కుప్పం,సెప్టెంబర్ 23 కుప్పంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ అంగీకరించారని కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం తెలిపింది. కుప్పం ప్రజల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష సెంటర్ ను కుప్పం ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మంగళవారం అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి కుప్పం నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలపడం జరిగింది. కుప్పం నియోజకవర్గ ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు.

# రెండు గ్రామాలకు రాక పోకలు బంద్

కారంపూడి మండల జర్నలిస్ట్ ఆర్కే (శుభోదయం న్యూస్): మూడు రోజుల క్రితం కారం పూడి మండలంలోని చిన్న గార్ల పాడు, చిన్న కొదమ, గుండ్ల గ్రామాల మధ్య కల్వర్టు దగ్గర వున్న ఆర్ అండ్ బీ రోడ్డు భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయింది. ఈ రోడ్డు గతంలో కూడా పాడైపోయిన పరిస్థితులు ఉండడం, కానీ ఆర్ అండ్ బీ అధికారులు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చేపట్టకపోవడం ప్రజలను తీవ్రంగా నిరాశ పరిచింది.ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు తాత్కాలికంగా మరమ్మత్తు చేయడానికి 25 లక్షల నిధులు అవసరం. అయితే ఈ నిధులు ఇప్పటివరకు మంజూరు కాలేదు. అందువల్ల, ఆ ప్రాంతంలోని ప్రజలు రోడ్డు గుండా ప్రయాణించడంలో, వ్యాపారం నిర్వహించడంలో, విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడంలో కష్టాలను ఎదుర్కొంటున్నారు.వైద్య సహాయం అత్యవసర పరిస్థితుల్లో, వైద్య సదుపాయాలకు చేరుకోవడం కష్టతరం అవుతుంది.వాణిజ్య నష్టాలు గ్రామాల్లో సరుకుల సరఫరా నిలిచిపోవడం, వ్యాపార నష్టాలు పెరుగుతున్నాయి.విద్యార్థుల సమస్యలు పాఠశాలలకు చేరడానికి విద్యార్థులు రోడ్డు విరామంతో ఇబ్బందులు పడుతున్నారు.ప్రాంతీయ అధికారులు చెబుతున్నారనుసారం, రోడ్డు శాశ్వత పరిష్కారం కోసం కల్వర్టు నిర్మించాల్సి ఉంది. దీని ఖర్చు 90 లక్షల రూపాయలు అవుతుంది. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు నిధులను మంజూరు చేయడం లేదు.ప్రతి వర్షాకాలంలో రోడ్డు పునరావృతంగా పాడైపోవడం, స్థానికుల జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

ప్రజలు పునరావృత సమస్యను పరిష్కరించమని పలు సార్లు స్థానిక అధికారులకు కోరారు. అయినప్పటికీ, నిధుల వాయిదా, ప్రాధాన్యం తక్కువగా ఉండటం వల్ల ఏ చర్యలు తీసుకోబడలేదు. ఇబ్బందులను ఎదుర్కొంటూ, ప్రజలు స్థానిక ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వర్షంలో రోడ్డు మరల కొట్టుకుపోవడం, తాత్కాలిక పరిష్కారం కూడా లేకపోవడం ప్రజలను బలహీనంగా మార్చుతోంది.

కారం పూడి మండలంలోని చిన్న గార్ల పాడు, చిన్న కొదమ, గుండ్ల గ్రామాల మధ్య కల్వర్టు రోడ్డు కొట్టుకుపోవడం కేవలం భౌతిక ఇబ్బందే కాకుండా ప్రజల జీవన విధానంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. శాశ్వత పరిష్కారం లేకపోవడం, ప్రతి వర్షంలో రోడ్డు మరల పాడైపోవడం కారణంగా, స్థానిక ప్రజలలో ఆరాధన, భయం, మరియు



ప్రభుత్వం మీద ప్రశ్నార్థకత తీవ్రంగా పెరుగుతోంది.

ఆర్ అండ్ బి ఎ ఈ సుబ్బారావును పోన్ లొ దిశ రిపోర్టర్ వివరణ కోరగా ప్రస్తుతానికి శాశ్వతంగా కల్వర్టు నిర్మించాలి అంటే 90 లక్షలు నిధులు కావాలి,అలాగె తాత్కాలికంగా నిర్మించాలి అంటె 25లక్షలు నిధులు మంజూరు కావాలని ఎస్టిమేట్ వేసి ప్రభుత్వానికి పంపించాము నిధులు మంజూరు కాగానే పనులు స్టార్ట్ చేస్తాము అని తెలిపారు.





## ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీకి రాష్ట్రంలో అపూర్వ ఆదరణ రాష్ట్ర నాయకులు పరంజ్యోతి

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం తిరుపతి వేమన విద్యా కేంద్రంలో జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బక్క పరంజ్యోతి పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కమ్మ రెడ్ల పాలన పోయి బహుజన రాజ్యం కోసం ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందని కావున ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీని బలపరచాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా భోజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ , ఏఐబిఎస్పి రాష్ట్ర మహిళ చైర్మన్ విమేశ్వర్ , ఏఐబిఎస్పి రాష్ట్ర మహిళ కన్వీనర్ లక్ష్మీ , అధిక సంఖ్యలో ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

## నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మితే కఠిన చర్యలు: -ఎస్సై మోహన్ రెడ్డి

జుక్కల్, ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 23 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని దాబాలలో మద్యం సేవించేందుకు, అమ్మేందుకు ఎలాంటీ అనుమతులు లేవని, నిబంధనలు అతిక్రమించి మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు , మంగళవారం బిచ్కుంద పోలీస్ స్టేషన్ లో దాబా హెూటల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా




ఎస్సై మోహన్ రెడ్డిమాట్లాడుతూ.. దాబా హెూటల్లో మద్యం సేవించరాదని, మద్యం అమ్మ రాదన్నారు. ధాబా హెూటల్ లో మద్యం తాగించడం, అమ్మడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఒక వేళ ధాబా హెూటల్ యజమానులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవిస్తే చట్టరీత్యా చర్యలు చేపట్టి దాబా సీజ్ చేస్తామని తెలిపారు.

# అత్యంత వైభవంగా జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీసైనికుల ఎక్స్ సర్వీసెస్ లీగ్ వారి ఆన్యువల్ జనరల్ బాడీ సమావేశం

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : విజయవాడ గవర్నర్ పేట మన్నవారి వీధినందు గల మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎక్స్ సర్వీసెస్ లీగ్ వారి ఆన్యువల్ జనరల్ బాడీ సమావేశం ఈ నెల 21 వ తేదీన జరిగినట్లు రాష్ట్ర లీగ్ ముఖ్య కార్యదర్శి కాగిత మాణిక్యరావు బాపట్ల నరాలశెట్టి వారి పాలెం లో ఈ రోజు జరిగిన త్రి దళ మాజీసైనికుల సమావేశం నందు తెలియచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఇండియన్ ఎక్స్ సర్వీసెస్ లీగ్ ఢిల్లీ నుండి జాతీయ అధ్యక్షులు బ్రిగేడియర్ ఇందర్మోహన్ సింగ్ (రిటైర్డ్) హాజరయ్యారు. పోలీస్ విభాగం విశ్రాంత అధికారి కోటేశ్వర రావు ప్రత్యేక అతిధిగా ఆహ్వానితులైనారు. బాపట్ల–విజయవాడ–బాపట్ల ప్రత్యేక బస్సు ద్వారా మాజీసైనికులు మరియు వితంతువులు సమావేశానికి చేరుకున్నారు. మాజీసైనికుల సంక్షేమ విషయాల గురించి ఇందర్మోహన్ చర్చించారు. సంవత్సర కాల సమయం లో ఆంధ్ర ప్రదేశ్ ఎక్స్ సర్వీస్ లీగ్ సభ్యులు చేసిన కృషిని ప్రశంసించారు. రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ అందిస్తున్న సేవలను బట్టి అభినందించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన సభ్యులతో ఇందర్మోహన్ భేటీ అయ్యారు. ఏజిఎం ఎన్నికల ప్రక్రియలో విడుదల చేసిన నోటిఫికేషన్ ను బట్టి నామినేషన్ వేసిన 11 మంది సభ్యులను బాధ్యతలను స్వీకరించడానికి ఏకగ్రీవంగా ఆమోదించారు. త్రి దళ విభాగాల మాజీసైనికులతో ముచ్చటించారు. కమిటీ సభ్యులు అతిధులను ఘనంగా సన్మానించారు. మాజీసైనికులకు నిరంతర సేవలను అందించుటలో కృషి చేస్తున్న రాష్ట్ర లీగ్ కౌన్సిల్ సభ్యులను మరియు గత సంవత్సర కాలం సేవలందించి పదవి విరమణ చేసిన కమిటి సభ్యులను నూతనంగా ఎన్నుకొనబడిన రాష్ట్ర కమిటీ సభ్యులు సత్కరించారు. ఆనందకేరింతల మధ్యలో సమావేశం అట్టహాసంగా జరిగింది. అధిక సంఖ్య లో స్త్రీలు పాల్గొనటం సంతోషం కలిగించింది. నూతన కమిటీ సభ్యులు బాధ్యతలను స్వీకరించారు. సభ్యులకు ఐఈఎస్ ఎల్ ఢిల్లీ వారి ఫోటో గుర్తింపు కార్డులను అందచేశారు. ఈ సమావేశంలో 26 జిల్లాల నుండి మాజీసైనికులు, వితంతువులు, జిల్లాల




కమిటీ సభ్యులు హాజరైనారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్, ఉపాధ్యక్షులు హేమన్నారాయణ, ముఖ్య కార్యదర్శి కాగిత మాణిక్యరావు, సంయుక్త కార్యదర్శి షేక్ అఖిల్, కోశాధికారి షేక్ కాలేషా, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ లు గా గోరికపూడి బాబు రావు, అన్నలదాసు శాంతయ్య, ఖేత్తావతు మంత్రు నాయక్, అబ్దుల్ సలాం, బూదాల యెషయ్య స్వామి బాబు లను సభ్యులు స్వాగతం పలుకుతూ అభినందించారు. వందేమాతరం గీతం తో ప్రారంభమైన ఆన్యువల్ జనరల్ బాడీ సమావేశం జన గణ మన గీతం తో ముగిసింది.

## నూతన ఎస్సై మహేందర్ ను కలిసిన పలువురు

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రానికి నూతనంగా బదిలీ పై వచ్చిన ఎస్సై మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భరంగేడిగీ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ




కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్,దేవానంద్,శ్రీనివాస్,అశోక్,సాయిలు, బీరుగొండ, ఒక్నూర్ అశోక్, బోధన్ సాయిలు,బస్వంత్,మల్లుగొండ,రాము,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 9వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ ఎంపిక

రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు గోదావరిఖనిలో 9వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ పెద్ద పల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు నిర్వహించిన ఎంపిక పోటీల లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జింక మల్లేశం తెలిపారు.ఈనెల 25 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి పోటీలు నిజామాబాద్ లో జరగనున్నాయని అక్కడ కూడా మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కనుకుంట్ల లక్ష్మణ్




ను మరియు క్రీడాకారున్ని అభినందించారు. హర్షవర్ధన్ ఎంపిక పట్ల పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి, శాస్త్రి, అరుంధతి మనోహర్, సంపత్ రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# దసరాకు ఊరు వెళ్తున్నారా జాగ్రత

**తంగడపల్లి ఎలిగేటి సురేందర్ రెడ్డి**

శంకర్ పల్లి, సెప్టెంబర్ 23, (శుభోదయం న్యూస్ ) ప్రతినిధి ప్రవీణ్: దసరా పండుగకు ఊరికి వెళ్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలిగేటి సురేందర్ రెడ్డి తెలిపారు.

దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులు పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళు తుండటంతో, ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు బాధ్యత. పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా ఆయన కోరారు. సెలవుల్లో బయటకు వెళ్ళినప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోవడం మంచిది.

తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు. మీ వాహనాలు ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు



ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. తెలిపారు.



## ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన.కార్మిక నాయకులు కర్కనాగరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 23: శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా వారికి, కూకట్పల్లి నియోజకవర్గ ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకన్న డాన్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం ఆగ్రో ఛైర్మెన్ కాసుల

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కూర్ పట్టణ కేంద్రం లో ఎస్సీ కాలనీలో 65 లక్షల రూపాయలతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు మాజీ మంత్రి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఎస్సీ కాలనీలోని ప్రధాన రహదారికి ఆని ఉన్న మట్టి రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం తో చిన్నపాటి వర్షానికే జలమయమై నీరు నిండుతుంది వర్షపు నీరు ఆగి దోమలు రావడం తో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి అనే ఉద్దేశం తో 65 లక్షల రూపాయలతో ఈ పనులు ప్రారంభించినట్టు ఆయన పేర్కొన్నారు. కాలనీవాసుల కు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తేలిపోయారు. ఈ సందర్భంగా వారికి కాలని వసూలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి వైస్ ఛైర్మన్ యామ రాములు,సొసైటీ ఛైర్మెన్ ఇంగు రాములు,మాజీ ఎంపీపీ రఘు,మాజీ ఎంపీటీసీ సందీప్,మండల అధ్యక్షులు శంకర్,నాయకులు శశికాంత్,బస్వరాజ్,కాంత్ రెడ్డి,రచప్ప,సనీపు గంగారాం,కొరిమే రఘు,ఆరిఫ్,రాజు పటేల్,గంగాధర్,హైమద్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మోకిలాలో బోర్ వెల్స్ ఆఫీసులో ఉన్న పరికరాలను లూటీ చేసిన గజదొంగలు

శంకర్పల్లి, సెప్టెంబర్ 23, (శుభోదయం న్యూస్) ప్రతినిధి ప్రవీణ్ : శంకర్పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో మెయిన్ రోడ్డుపైన ఉన్న షెటర్లో మహిపాల్ రెడ్డికి సంబంధించిన బోర్వెల్స్ ఆఫీస్ ఉండేది. ఆ యొక్క ఆఫీసు సంవత్సర కాలం నుండి ఉన్నది. ఈరోజు అనగా మంగళవారం నాడు ఆఫీసు ఓపెన్ చేసి చూసేసరికి పరికరాలు కనబడలేదు. దీనిని గమనించి చుట్టుప్రక్కల ఉన్న షట్టర్స్ వారితో మాట్లాడితే పెద్ద ట్రాక్టర్ తీసుకొని వచ్చి సామాన్లు అంతా ఎత్తుకెళ్లారు అని తెలిపారు.గత వారం రోజులుగా ఆఫీసు యజమాని బోర్ బండి కి చిన్న చిన్న రిపేర్లు, ఉండటంవల్ల రోజు వారిగా ఎల్బీనగర్ వెళు తుండేవాడు. అది చూసుకొని గజదొంగలు ఆఫీసును, బండి పరికరాలను లూటీ చేశారు. పోలీసు వారు దీనిని గమనించి, చుట్టుపక్కల ఉన్న షెటర్స్ వారితో మాట్లాడి, ఫ్లాట్ ఓనర్ తో మాట్లాడి ఆ యొక్క గజదొంగలపైన తగిన చర్యలు తీసుకుంటాము అన్ని హామీ ఇచ్చారు.




## నూతన అదనపు ఎస్పీని కలిసిన జోగులాంబ గద్వాల ట్రాఫిక్ ఎస్.ఐ బాలచంద్రుడు

గద్వాల్, జిల్లా ప్రతినిధి –రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా అదనపు ఎస్పీ కే శేఖర్ గారు విచ్చేసిన సందర్భంగా వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



# బలవంతంగా భూసేకరణ జరపడాన్ని వెంటనే నిలిపివేయాలి

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూమికి భూమితో పాటు బహిరంగ మార్కెట్ ఆధారంగా మూడు రెట్ల పరిహారాన్ని వెంటనేఅందించాలి ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,రీజనల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ పేరుతో కార్పొరేట్లకు వేల కోట్లు కట్టబెట్టే విధంగా పేదల నుండి బలవంతపు భూసేకరణ వెంటనే నిలిపివేయాలని 2013 భూసేకరణ చట్ట ప్రకారం భూమికి భూమితో పాటు బహిరంగ మార్కెట్లో భూమి కొన్న విలువను ఆధారం చేసుకొని మూడు రేట్లు అధికంగా పరిహారాన్ని చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్డి జహంగీర్ డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదట చేసిన అలైన్మెంట్ను మార్చి మరో ప్రాంతం గుండా అలైన్మెంట్ చేయడానికి కార్పొరేట్లకు అనుకూలంగా చేసిందని విమర్శించారు అనేకమంది చిన్నసన్న పేద రైతుల భూములను రీజినల్ రింగ్ రోడ్ పేరుతో పేదల నుండి బలవంతంగా భూములను లాక్కోవాలని చూడడం వెంటనే ప్రభుత్వం మానుకోవాలని రైతులు ప్రభుత్వం మీద తిరగబడక ముందే ప్రభుత్వం ఆలోచించాలన్నారు. గత ప్రభుత్వం మార్చిందని అధికారంలోకి రాకముందు త్రిబుల్ ఆర్ బాధితులకు అండగా ఉంటామని ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు ఎందుకు మర్చిపోతున్నారని ప్రశ్నించారు.అలైన్మెంట్ మార్పు, తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సీపీఐఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, భూ సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. బలవంతంగా భూములను తీసుకో వాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో రీజనల్ రింగ్‌రోడ్డును 100 మీటర్ల వెడల్పుతో నిర్మించాలని హెచ్ఎండిఏ నోటిఫికేష న్‌ను ఇచ్చిందని తెలిపారు. దీనికోసం భూములు తీసుకుంటామని ప్రకటించారని గుర్తు చేశారు. రైల్వే ట్రాక్ కొరకు మరొక 40 అడుగులవెడల్పుతో రోడ్డును పెంచుతా మని ప్రభుత్వం చెబుతున్నదన్నారు.మొదటి అలైన్‌మెంట్ మార్చి రెండోసారి అలైన్‌మెంట్ చేశారనీ, ఇప్పుడు మూడో అలైన్‌మెంట్‌ను తయారుచేసి విడుదల చేశారని పేర్కొన్నారు. ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల్లోకి రోడ్డు మార్గం లేకుండా చూస్తున్నారని ఆరోపించారు. ఎకరం, రెండెకరాలు, మూడెకరాలున్న చిన్న సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్‌రోడ్డు కోసం తీసుకుంటున్నట్టుగా ప్రభుత్వం పై ఆరోపణలొస్తున్నాయని తెలిపారు. ఆ భూములను నమ్ముకునే బతుకుతూన్న రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రింగ్‌రోడ్డు అలైన్‌మెంటును ఎందుకు మార్చుతున్నదో స్పష్టతని వ్వాలని డిమాండ్ చేశారు. కేవలం కొద్దిమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్యమైన చిన్న రైతుల జీవితాలను దెబ్బతీసేటువంటి వైఖరిని మానుకోవాలని సూచించారు.ఆర్ఆర్ఆర్ భూబాధితుల సమస్యలపై సిపిఎం మొదటి నుండి బాధితులకు అండగా జరిగిన అనేక పోరాటాల్లో అగ్రభాగాన ఉందని భవిష్యత్తులో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను ముట్టడించే భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు.ఈ శిక్షణ తరగతులకు కవిడే సురేష్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు




మెరుగు వెంకటేశం, తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కొమ్మిడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజులఆంజనేయులు,మొగిలి పాక గోపాల్,కొండే కిష్టయ్య, కల్నూరి రామచంద్రర్,కర్ణ కంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి,భూమి మాధవి, భీమనబోయిన జంగయ్య, నాయకులు రేఖల లక్ష్మీనారాయణ, దొడ్డి బిక్షపతి, కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, గర్దాసు నరసింహ, పల్సం స్వామి, రాధారపు మల్లేశం, చేగురి నగేష్, వేముల నాగరాజు, దేశపాక రవి,రుద్ర పల్లి రామలింగం, భూమి బాలశంకర్,ఉంద్రాటి పాపయ్య, దయ్యాల మల్లేశం, గూడూరు బుచ్చిరెడ్డి, మద్దెల మారయ్య,దేశపాక బాబు, పిట్టల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిపిఓకి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిసేడ్ కార్తీక్

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి.జమ్మిచేడు కార్తీక్ 4 నెలలు గడుస్తున్న జీతాలు ఇవ్వని ప్రభుత్వం ప్రతినెల 5వ తేదీ లోపల జీతాలు చెల్లించాలిగ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం. 19000 ఇవ్వాలని



డియుండ్సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలిఈ సందర్భంగా జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ..గద్వాల జిల్లాలో 1100 మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఏడాదికి మూడు జతల బట్టలు సబ్బులు నూనెలు ఇవ్వాలని లేనిపక్షంలో అలవెన్స్ రూపంలో ఇవ్వాలని వారు కోరారు. వయసు మీద పడిందని సాకుతో కార్మికులను మారిస్తే వారి స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రతి వర్కర్ కు ఇన్సూరెన్స్ ఐదు లక్షల అమలు చేయాలి ప్రమాద భీమ కింద ఐదు లక్షల ఇవ్వాలని ఈ సందర్భంగా డిపిఓ ని కోరారు.అత్యంత మురికి పని అపరిశుభ్రంత కుడిన పనిని తమ సొంత పనిగా భావించి చేస్తున్నారు అని తెలిపారు. గ్రామ పంచాయితీ వర్కర్ స్ వల్ల ఈనాడు గ్రామాలన్ని పరిశు భ్రమయ్యాయిదీంతో దేశం లోనే తెలంగాణ రాష్టానికి అనేక అవార్డులు వస్తున్నాయని వారు తెలిపారు. అలాంటివి బ్రోకర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 19వేల రూపాయలు చెల్లించాలని వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.మల్టీ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసికార్మికులకు కావలసిన బూట్లు, గ్లౌజులు, రైన్ కోట్లు, మొదలగు వర్కర్లకు కావలసిన పనిముట్లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జనాభా ప్రతిపాధన ఇప్పుడున్న జనాభా లేక్కల ప్రకారం కార్మికు లను పెంచాల్సిన ఆవసరం ఉంది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలి అతి తక్కువ వేతనాలు తీసు కుంటాం ప్రభుత్వం మల్టీపర్పస్ విధాన్నాని కాంట్రాక్ట్, ఆవుట్ సోర్సింగ్, నిర్దేశించిన వేతనాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వమే పి.ఆర్ సి 30% నివేదిక ప్రకారం కనీస వేతనం రు. 19000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పండుగ పూట సేవా హస్తం..!

## -రెండు నెలల రేషన్, కొత్త బట్టలు అందజేత

## -శ్రీ సీతారామ సేవా సమితి అద్వర్యంలో మానవీయ సేవా కార్యక్రమం

గోదావరిఖని టౌన్, రిపోర్టర్ - (శుభోదయం న్యూస్):శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో ఓ పేద కుటుంబానికి అండగా నిలిచారు. దుబ్బపల్లిలో నివసిస్తున్న ఓరం కార్తీక్ అనే నిరుపేద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నడుం పని చేయని స్థితికి చేరుకున్నాడు. ప్రస్తుతం కాలులు కూడా పనీ చేయక, పూర్తిగా మంచానికే పరిమిత మయ్యాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కూడిన కుటుంబాన్ని పోషించేందుకు సామర్థ్యం లేక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న అతనికి పండుగ పూట కనీస అవసరాలు కూడా నెరవేర్చ లేని దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న గోదావరిఖని ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించి, కార్తీక్ కుటుంబానికి రెండు నెలల వరకు సరిపడే బియ్యం,నిత్యావసర సరుకుల తో పాటు కొత్త బట్టలు అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు కార్తీక్, సురేష్, రాంచందర్, వాసు, శాంతికి, సేవా సమితి సభ్యులతోపాటు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, సభ్యులు కుట్కురి శాంతి, కొండు రమాదేవి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. శ్రీ సీతారామ సేవా సమితి ఈ తరహా మానవీయ కార్యక్రమాలను



నిరంతరం నిర్వహిస్తూ ఎంతోమంది గుండెల్లో స్థానం సంపాదించుకుంటోందని సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ అన్నారు.

# పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో మంగళవారం రైతు వేదిక నందు డ్రాగన్ ఫ్రూట్ పంట యొక్క సాగు వివరాలు గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తెలియజేయడం జరిగింది.అదే విధంగా గ్రామంలోని పత్తి పంటలను మరియు పంట నమోదు కార్యక్రమాన్ని



అధికారులు పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సక్రియ నాయక్ అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పత్తి పంటను పరిశీలించి తగు సూచనలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సక్రియ నాయక్,మండల వ్యవసాయ అధికారి జె. రాధ,వ్యవసాయ విస్తరణ అధికారులు కే.విమల, సి.వినోద్ కుమార్,గ్రామంలోని గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూరాలకు భారీగా వరద.. 42 గేట్లు ఎత్తివేత

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద వస్తున్నది. ఎగువన వర్షాలు, జలాశయాల నుంచి నీటిని విడుదల చేయడంతో జూరాలకు 3.42 లక్షల క్యూసెక్కుల ఇన్ వస్తున్నది. దీంతో అధికారులు 42 గేట్లు ఎత్తి 3.16 లక్షల



క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు. ప్రస్తుతం 8.790 టీఎంసీలు ఉన్నది.ఇక శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్కు వరద కొనసాగుతున్నది. ప్రాజెక్టుకు 3లక్షల57 వేల 333 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో అధికారులు 10 గేట్లను 5 అడుగుల మేర, 16 గేట్లను 10 అగుడుల మేర ఎత్తి అతే మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమ, కుడి విద్యుత్ ప్లాంట్లలో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది.సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.70 అడుగులు ఉన్నది. ప్రాజెక్టులో మొత్తం 312 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 303.94 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

# నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన.... 346 కోట్ల రూపాయలు తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలి

## -వేల్పుల కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి, బీసీడబ్ల్యూ యు-సీఐటీయూ

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): గోదావరిఖనిలోని ఏ ఎల్ ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఏ ఎల్ వో శ్రీకాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమార స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 జులై 22వ తేదీన జీవో నెంబర్ 12 ను విడుదల చేసిందని అన్నారు.ఈ జీవోలో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల వారికి కార్మికుల ప్రమాద మరణం, సహజ మరణాలకు సంబంధించిన బెనిఫిట్స్ తో పాటు పాక్షిక, శాశ్వత అంగవైకల్యం కు రావలసిన బెనిఫిట్స్ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రోజున ఏ ఎల్ వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అదే విధంగా జీవో నెంబర్ 12 ను సవరించాలని, నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన 346 కోట్ల రూపాయలు తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని దానికి కారణమైన అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు నేరుగా ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిఎస్సి సంస్థ ద్వారా హెల్త్ టెస్టులను చేయిస్తున్నారని దీన్ని రద్దు చేయాలని, కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. అదే విధంగా 60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, పిల్లల చదువులకు స్కాలర్షిప్, గృహవసతి, అడ్డాల్లో మౌలిక సదు పాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు



తుంగపిండి మల్లేష్, నాయకులు అడారి నరసింగ రావు, గుండు కనకయ్య, గౌరక్క శ్రీనివాస్, దొంతల పోచయ్య, వై.సత్యం,మిల్కూరి విజయలక్ష్మి, రాసపల్లి పరమేష్, బంగారి మోహన్, సరికొమ్ముల మధు,అంజయ్య, చిత్తారి మల్లేశం, చిలకాని రవీందర్, కే. రాంబాబు, గట్టు భీమయ్య లతో పాటు కార్మికులు పాల్గొన్నారు

# చిట్కుల్ స్వయం భూ తుల్జా భవాని మాత దేవాలయాన్ని దర్శించుకున్న... ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో శ్రీ స్వయం భూ తుల్జా భవాని మాత దేవాలయాన్ని మంగళవారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమానికి లక్ష రూపాయల సొంతనిధులను విరాళంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం భూగా వెలసిన అమ్మవారి దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.



# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు మండలంలోని పత్తి కాటన్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీమత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతాప రాములు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలు ఏర్పాటు కాకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. సీసీఐ ద్వారా వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని అధికారులను ఆయన కోరారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి**

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను విని తక్షణమే అధికారులను ప్రజా



సమస్యలను పరిష్కారం చేయాలని ఆదేశించారు పలువురు ప్రజా సమస్యలపై స్పందించినందుకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండంలో ఘనంగా జననేత "కోరుకంటి చందర్" జన్మదిన వేడుకలు

## ఆశ్రమాల్లో అన్న దానాలు... పేదలకు సేవ కార్యక్రమాలు.. అర్థిక సహాయాలు

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): రామగుండం నియోజకవర్గ జన హృదయ నేత, ఆపద్బాంధవుడు,మనసున్న మారాజు మాజీ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గారి జన్మదిన వేడుకలు రామగుండం నియోజకవర్గం పాలకుర్తి, అంతర్గాం, రామగుండం కార్పోరేషన్ పరిధిలో ఘనంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు, కోరుకంటి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లో గ్రామాల్లో సేవ కార్యక్రమాలు అన్న దాన కార్యక్రమాలు, అర్థిక సహాయలందించారు.కోరుకంటి చందర్ క్షేమంగా నిండు నూరేళ్ళు ఆయూర్ ఆరోగ్యాల తో వర్ధిలాలని దేవాలయాల్లో పూజ కార్యక్రమాలు చేపట్టారు. రామగుండం పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తబిత అశ్రమం లో అన్నదానం చేశారు. ఎన్టీపీసీ సాయి సేవ మందిర్ లో మాజీ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్ కుమ్మరి శారద దంపతులకు అన్న దానం చేశారు. స్దానిక గోదావరి ఖని ప్రధాన చౌరస్తాలో మాజీ కార్పోరేటర్ పాము కుంట్ల భాస్కర్ నాయకులు నీరటి శ్రీనివాస్ ధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక వ్యవస్దాపకులు కౌటం బాబు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు ముద్దసాని సంధ్యా రెడ్డి అధ్వర్యంలో జ్యోతి గాంధీ పౌండేషన్, అక్షయ పాత్ర ఫౌండేషన్ సంయుక్త నిర్వహణ లో దివ్యాంగులైన మహిళలకు విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణి దీప్ చేతుల మీదుగాచీరలను అందించారు. బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ నారాయణ దాస్ మారుతి అధ్వర్యంలో జ్యోతి గాంధీ పౌండేషన్ నిర్వహణలో పేదింటి పిల్లలకు పాకెట్ మనీ అందించారు. టిఆర్ఎస్వీ రామగుండం నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొలుగూరి సాయి కుమార్ చింటూ అధ్వర్యంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో పేదింటి వారికి పాకెట్ మనీ అందించారు...

రామగుండం నగర పాలక మాజీ మహిళ కార్పోరేటర్లు గాదం విజయ, కల్వచర్ల కృష్ణ వేణి, జనగామ కవిత సరోజిని, బాదే అంజలీ దేవి మహత్కార్యం చేపట్టారు. జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో..డయాలిసిస్ పేషంట్లకు పాకెట్ మనీ అందించారు.అమ్మపరివార్ ఆశ్రమంలో కోలుగూరి సాయి కుమార్ (చింటూ) అన్నదానం చేశారు. అంతర్గాం మండల కేంద్రం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ సర్పంచ్ బండారి ప్రవీన్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈశ్వర కృప ఆశ్రమంలో అన్నదానం, 8 వ కాలనిలో సేవ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఆర్శనపల్లి



శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ కొలిపాక మధుకర్ రెడ్డి ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ శిరంశెట్టి శ్రీనివాస్,అర్శణపెల్లి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, కర్రీవేద శ్రీనివాస్ రెడ్డి,శివరాత్రి గంగాధర్, గుమ్ముల నవీన్, సారయ్యా నాయక్, పార్నంది జస్వంత్, కాగితాల సాయి కృష్ణ, పుల్లకొల ప్రశాంత్, బొడ్డుపల్లి ఆశ్వంత్, ముత్యాల రిషి, నస్పూరీ ఆకాష్, కోడి పుంజుల సాయి, మహిళ నాయకురాలు కోడిపుంజుల కోమల తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపూర్ మదర్సాలో ఫుడ్ పాయిజన్ పది మందికి అస్వస్థత

## -రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

రామాయంపేట (శుభోదయం న్యూస్) మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని మదర్సాలో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకుంది.ఈ సంఘటనలో 10 మంది చిన్నారులు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు.వెంటనే సమాచారం అందుకున్న అధికారులు వారిని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది పర్యవేక్షణలో చిన్నారులు చికిత్స పొందుతూ ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉన్నట్టు సమాచారం.మరో 25 మంది పిల్లలు మదర్సాలో ఆరోగ్యంగానే ఉన్నారని అధికార వర్గాలు వెల్లడించాయి.ఈ ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని స్వయంగా మంగళవారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం చికిత్స పొందుతున్న చిన్నారులందరూ బాగానే ఉన్నారని వైద్యులు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి సరైన వైద్యం అందిస్తున్నారన్నారు.ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టళ్లు,ప్రైవేట్ విద్యాసంస్థలు పిల్లలకు ఎల్లప్పుడూ నాణ్యమైన ఆహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే హోటళ్లు,రెస్టారెంట్లు కూడా వంటగదులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు.అదేవిధంగా ఆహారం విషయంలో నాణ్యత నిబంధనలు పాటించని హొటళ్లపై,రెస్టారెంట్లపై రెసిడెన్షియల్ హాస్టళ్లలపై



కఠిన చర్యలు వెంటనే తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.అయన వెంట జిల్లా ఇంచార్జి డిఎంహెచ్వో సృజన,జిల్లా స్పెషల్ ఆఫీసర్ కోఆర్డినేటర్ శివదయాల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ లింబాద్రి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట,నిజాంపేట పరిధిలో డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ తనిఖీలు

రామాయంపేట (శుభోదయం న్యూస్) మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం నాడు రామాయంపేట మరియు నిజాంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డాగ్ స్క్వాడ్ మరియు బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో యాంటీ సబోటేజ్ చెక్స్,నార్కోట్ బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్ సహాయంతో రైల్వే స్టేషన్‌లు, బస్ స్టేషన్‌లు,ధాబాలు,కల్లు కాంపౌండ్లు,పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రధాన ఉద్దేశ్యం గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలన,అక్రమ రవాణా అరికట్టడం,మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ వంటి వాటి విక్రయంపైన నిఘా పెట్టడం జరుగుతుందన్నారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా,రవాణా చేసినా విక్రయించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని,గంజాయి రహిత జిల్లా సాధనలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు.ఎవరైనా మత్తు పదార్థాల



వ్యాపారం చేస్తున్నారని తెలిసిన వెంటనే డయల్ 100 టెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాలని తెలియపరచారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మండల తహసిల్దార్ రజనీకుమారి

రామాయంపేట (శుభోదయం న్యూస్) మెదక్ జిల్లా రామాయంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల తహసిల్దార్ రజనీకుమారి మంగళవారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన దాదాపు10 మంది మదర్సాకు చెందిన విద్యార్థులు బీహార్ నివాసితులందరూ గత సోమవారం రాత్రి 3 గంటలకు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారని తెలిపారు.మిగతా 25 మంది మదర్సాలో ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొన్నారు.అస్వస్థత గురైన వారిలో ఇద్దరు మాత్రమే అబ్జర్వేషన్ లో వైద్యులు ఉంచారని తెలిపారు.మిగతా వారి పరిస్థితి నిలకడగా ఆరోగ్యంగానే ఉందని తెలిపారు.అబ్జర్వేషన్ లో ఉన్న ఇద్దరికీ మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.రెసిడెన్షియల్ హాస్టళ్లలో హొటలలో రెస్టారెంట్లలో ఆహార నియమాల విషయంలో వంట గదులు తప్పకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అపరిశుభ్రంగా ఉన్నట్లయితే ఆ యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకుంటామని తెలియపరచారు.

### మై భారత్ యువ భారత్,యువజ్యోతి

# ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

### ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్

### బొంతల సత్యనారాయణ

రామాయంపేట (శుభోదయం న్యూస్) మై భారత్ యువ భారత్ సిద్దిపేట మరియు స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల సెప్టెంబర్ 26,27 తేదీలలో యూత్ క్లబ్ లకు యూత్ బ్లాక్ లెవెల్ వాలీబాల్ ఫుట్బాల్ షటిల్ పోటీలు బ్లాక్ లెవెల్ నిర్వహించనున్నట్లు క్రీడా ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ యువజన్లో క్రీడా స్ఫూర్తి మానసిక మరి ఆరోగ్య కోసం క్రీడా పోటీలను నిర్వహించడమే కాకుండా కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచిత భోజనం సర్టిఫికెట్లు బహుమతులు ఉంటాయని తెలిపారు.బ్లాక్ లెవల్ ఈ టోర్నమెంట్లో చిన్నశంకరంపేట చేగుంట రామాయంపేట నార్సింగి మండలాల నుండి యూత్ క్లబ్ యువజనులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ క్రీడా కార్యక్రమాన్ని విజయం చేయాలని అయన కోరారు.

# 57 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 125 మంది లబ్ధిదారులకు



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 74 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించబోయే సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సాకి చెరువు కట్టపై బతుకమ్మ పండగ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలతోపాటు ప్రముఖ



జానపద సినీ గేయ కళాకారులచే సంస్కృతిక విభావరి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ ఘాటు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బందితోపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డి ఈ కృష్ణవేణి, ఏ ఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 18వ ఏట దుర్గమాతను నెలకొల్పడం ఎంతో అదృష్టం

## -నీలం మధు ముదిరాజ్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్



గ్రామంలోని తన ఇంటి ఆవరణలో గత 18సంవత్సరాల నుండి నెలకొల్పుతున్న దుర్గమాత సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని తెలిపారు. అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# బిచ్కుందలో భారీ వర్షం, ఇళ్లల్లోకి వచ్చి చేరిన వర్షపు నీరు

జుక్కల్, ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 23 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గల 15వ వార్డు రోడ్డు మొత్తం వాగుల మారింది. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లు పూర్తిగా నీటితో నిండిపోయాయి. మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లల్లో వర్షపు మురికి నీరు వచ్చి చేరింది నీటి తోపాటు విషపూరిత జీవులు వస్తున్నాయని వాపోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన రహదారి అయిన బిచ్కుంద బాన్సువాడ రోడ్డు వెడల్పు కొరకు ఇరువైపులా డ్రైనేజీని అసంపూర్తిగా నిర్మించడంతో శ్రీరామ కాలనీకి ఇరువైపులా మురికి నీరు,వర్షపు నీరు



వస్తున్నాయని వాపోయారు. ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కాట్రియాల తండాలో ఘనంగా దసరా ఉత్సవాలు

రామాయంపేట (శుభోదయం న్యూస్) మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల తండాలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.దసరా పండుగ పురస్కరించుకుని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.తాండకు చెందిన పలువురు భక్తులు భవానీ మాత మాల ధరించి తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఉదయం ప్రతిరోజు అమ్మవారికి అభిషేకాలు, అర్చన,బోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.దసరా



సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఆలయ పూజారి రాజు మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి పూజారి రాజు మహారాజు,రాజేందర్ నాయక్. బాల్య నాయక్. సర్దార్ నాయక్. నరేష్. జగన్. శ్రీకాంత్.బంజారా గిరిజన మహిళలు తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు శ్రీరామరక్ష శక్తి ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ యాప్ టూ టౌన్ సిఐ ఏపీ మస్తాన్

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 24 (శుభోదయం న్యూస్) : శక్తి ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ యాప్ మహిళలకు శ్రీరామరక్షటూటౌన్ సీఐ ఏపీ మస్తాన్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో పి యం ఉష స్కీం కింద ఎంప్లాయ్మెంట్ లో శక్తి వుమన్ అండ్ చైల్డ్ సేఫ్టీ యాప్ ను యొక్క అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మయ్య వన్ టౌన్ టూ టౌన్ సిఐలు మనోహర్ ఏపీ మస్తాన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా టూటౌన్ సీఐ ఏపీ మస్తాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ తమ తమ మొబైల్ ఫోన్లలో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆపద సమయంలో ఈ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చన్నారు తక్షణమే పోలీసులు అక్కడ చేరుకుని రక్షించే అవకాశాలు నూటికి నూరు శాతం ఉంటాయని ఆయన వెల్లడించారు నేటి సమాజంలో మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ యాప్ ద్వారా ఈ ఆపద సంభవించిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేస్తే తక్షణమే స్పందిస్తారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వాణిశ్రీ వైస్ ప్రిన్సిపల్ శర్మ అధ్యాపకులు విద్యార్థులను పాల్గొన్నారు.

## లోక కళ్యాణ మేలను లబ్ధిదారులు సద్వినియం చేసుకోండి

### -మున్సిపల్ చైర్ పర్సన్ భవాని

గుంతకల్లు ప్రతినిధి పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 23 (శుభోదయం న్యూస్) : లోక కళ్యాణమేలను ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ భవాని పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలోస్వానిధి డే సమృద్ధి యోజన లో భాగంగా గుంతకల్ పురపాలక సంఘం నందు లోక కళ్యాణమేల నిర్వహించడం జరిగింది. లోక లోక కళ్యాణ మేల గురించి మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ అధ్యక్షత వహించడం జరిగింది డిస్టిక్ ఆఫీసర్ టిపిఆర్ఓ ఎస్ వి ప్రసన్న బాబు మాట్లాడుతూ పి ఎం స్వామి ది 1.0 యందు నేటి వరకు




పెండింగ్లో ఉన్న రుణాలకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం జరిగింది. అనంతరం టిఎంసి కిరణ్ మాట్లాడుతూ బ్యాంకు వారు రిజెక్ట్ చేసిన అప్లికేషన్ తిరిగి వాటికి ఈ కేవైసీ చేసి బ్యాంక్ కి సబ్మిట్ చేయడం జరిగింది. డిజిటల్ పేమెంట్ ల ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం వీటితోపాటు పీఎంస్ అనేది 2.0 నేటి నుండి ప్రారంభం కానుంది అని తెలియజేశారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు లోక కళ్యాణ మేలలు నిర్వహించడం జరుగుతుంది. ఈ లోక కళ్యాణ మేళల ద్వారా అర్హులైన వారిని పంపించడం వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే సదుపాయం చేయాలి అని తెలియజేశారు అలాగే హెూటల్స్ నిర్వహించే వారిని ఎఫ్ ఎస్ ఏ ఐ వారితో అవగాహన నిర్వహించాలి ఈ పథకం డిసెంబర్ 31 2030 దాకా పొడిగించడం జరిగింది కావున ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నారు. మొదటి విడత 10 నుండి 15,000 రెండవ విడత 20 నుండి 25 వేలు మూడవ విడత 50 వేల రూపాయలు దాకా రుణాలు ఇచ్చేలా ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు అనంతరం డాక్టర్ జయవర్ధన్ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కలిగించడం జరిగినది అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ భవాని గారు మాట్లాడుతూ లోక కళ్యాణ మేలని లబ్ధిదారులు సరిగా వినియోగించుకొని సరైన సమయంలో చెల్లించి అధికంగా రుణాలు పొంది అభివృద్ధి చెందాలని తెలియజేశారు. టీ పి ఆర్ ఓ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సోలార్ సిస్టం ఉపయోగించి దేశాన్ని సూర్య ఘర్ గా నిర్వహించాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమానికి మహిళా సంఘ సభ్యులు ఆర్పీలు మరియు జిఎన్ఎమ్ నర్సులు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జింక్ ఆహారము మిఠాయిలకు పిల్లలను దూరంగా ఉంచాలి : సిపిడిఓ శ్రీదేవి



గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 24 (శుభోదయం న్యూస్) : పిల్లలలో పెరిగిపోతున్న ఊబ కాయాలకు ముఖ్యంగా జింక్ ఆహారము, మిఠాయిలు ప్రధాన కారణమని వీటికి దూరంగా పిల్లలను ఉంచాలని అంగన్వాడి సిడిపిఓ శ్రీదేవి పిలుపునిచ్చారు మంగళవారం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహెూత్సవాలలో భాగంగా విడపన కల్లు మండలం పాల్తూరు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఎత్తు బరువు కంటే ఎక్కువ ఉండటాన్ని ఊబకాయం అంటారని అందుకు పిల్లలకు మంచి సరైన పోషకాహారాన్ని ఇచ్చి ఇస్తే ఉబకాయ సమస్య తగ్గిపోతుంది అన్నారు ముఖ్యంగా ఆహారంలో ఉప్పు, పంచదారాలను తగ్గించాలన్నారుమట్టితో తయారు చేసిన బొమ్మలను పిల్లలకు ఆమె చూపించారు ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఎల్లమ్మ, ఎంపీపీ కరణం పుష్పవతి, గ్రామ సర్పంచ్ జ్వాలా రాణి, అంగన్వాడీ సూపర్వైజర్లు పుష్పవతి, విజయ్ కుమారి, కోఆర్డినేటర్ రామ్మోహన్, అంగన్వాడి టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.



## గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ దేవి

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 24 (శుభోదయం న్యూస్): పట్టణంలోని మస్తాన్ పేటలో వెలసిన శ్రీ శ్రీ శ్రీమారెమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా శ్రీ శ్రీ శ్రీమారెమ్మ దేవి మంగళవారం మంగళవారం భక్తులకు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ లో అమ్మవారికి తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు ఆలయ నిర్వాహకులు కీర్తిశేషులు బలరామయ్య కుమారులు జి ఆర్ బి రామ్మోహన్, జి ఆర్ బి ప్రతాప్ బాబులు భక్తులకు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నారు

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం

### - : మల్లెల ప్రసాద్

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 24 (శుభోదయం న్యూస్): మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే తక్షణమే పోరాడుతామని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ హెచ్చరించారు మంగళవారం కనేకల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారుఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ వైద్య విద్య చదువుకోవడానికి




అడ్డ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంలో ఉన్న17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటుకు జాతీయ వైద్య మండలి అనుమతితో నిధులు సమకూర్చింది,ఈ కళాశాలను ఏర్పాటు చేసేటప్పుడు ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల కు దూరం చేసే విధంగా 107, 108 జీవోను తీసుకొచ్చాయని, మా ప్రభుత్వం వైద్య విద్యార్థులకు అండగా నిలుస్తుందని లోకేష్ బాబు తన యువగలం పాదయాత్రలో వైద్య విద్యార్థులందరికీ సమాన విద్యను అందిస్తామని ఉచిత విద్యను అందిస్తామని ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం తీసుకొచ్చిన 17 వైద్య కళాశాలలకు సంబంధించి 1800 మెడికల్ సీట్లు రద్దు చేయమని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ లకు లేఖ రాయడం చాలా దుర్మార్గం 80 శాతం నిర్మాణం పూర్తి చేసుకొని ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నాయి ఆ కళాశాలలను 66 సంవత్సరాలు లీజుకు ఇచ్చే విధంగా పి 4 విధానాన్ని తీసుకువచ్చి వైద్య విద్యను కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పూర్తిగా దూరం చేయడమే అవుతుంది దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి వెంటనే పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి 107, 108 జీవోలను రద్దు చేయాలి కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని రద్దు చేసి 17 వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం కార్యదర్శి బాబా పక్కృద్దీన్ నాయకులు శ్రీకాంత్,సురేష్,సతీష్, ఆర్ సురేష్, అనిల్,గంగిరెడ్డి,వీరేష్, చరణ్,నరేష్, చిన్న,రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర మరువలేనిది

### ఆలయ నిర్వాహకులు విజయ ప్రసాద్ యాదవ్

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 24 (శుభోదయం న్యూస్): మద్దికేర గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ జరిగే కార్యక్రమా లను పాత్రికేయులు తమ పత్రికల యందు మీడియా మిత్రులు తమ చానల్ నందు విశేషంగా ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారని వీరి పాత్ర మరువలేని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు విజయ్ ప్రసాద్ యాదవ్ కొనియాడారు మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో పలు పత్రికల పాత్రికేయులను మీడియా పాత్రికేయులను ఆయన ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విజయ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దేవాలయంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు తమ పత్రికలు మీడియా ద్వారా ప్రజలకు పలు ప్రభుత్వ అధికారులకు వార్తలు చేరవేస్తున్నారని ప్రశంసించారు.



## వృద్ధులపై దాడి చేసి బంగారం ఎత్తుకుపోయిన దొంగలు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాదు (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో ఓ ఇంట్లో భారీగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. లక్కవరంలో నివాసముంటున్న వందనపు రూక్కయ్య లక్ష్మీ కుమారి నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి తెల్లవారుజామున దొంగలు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న భారీ ఎత్తులో అభరణాలు క్యాష్ బంగారు ఆభరణాలతో పాటు విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు.



ఈ చోరీపై లక్కవరం పోలీసులకు బాధితులు అర్ధరాత్రి ఫిర్యాదు చేయడం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. చోరీ జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్ లను పోలీసులు పరిశీలిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే జంగారెడ్డిగూడెం డిఎస్పి సర్కిల్ ఇన్స్పెక్టర్ తడికలపూడి ఎస్సై సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.
మరి కొద్ది సేపట్లో ఏలూరు నుంచి క్లూస్ టీం. రానుంది..దొంగతనం చేయడానికి ముగ్గురు వ్యక్తులు వచ్చారని భయభ్రాంతులకు గురి చేశారని బాధితులు చెబుతున్నారు.

## లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా ఇంటికి అదనపు రక్షణ

### ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ) దసరా, దీపావళి వంటి పండుగల సమయంలో చాలా మంది కుటుంబాలు తమ ఇళ్లకు తాళాలు వేసి బంధువులను కలవడానికి లేదా సెలవుల్లో వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. ఇలాంటి సందర్భాలలో ఇళ్ల భద్రతపై ఆందోళన సహజం. ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ప్రజలకు విజ్ఞప్తి లాక్డ్



హౌస్ మానిటరింగ్ సిస్టంను వినియోగించండి. దీని వలన కలిగే ప్రయోజనాలు.. ఇంటి భద్రత పెరుగుతుంది మీరు లేని సమయంలో పోలీస్ విభాగం మీ ఇల్లు పర్యవేక్షిస్తుంది. ఆస్తి రక్షణ దొంగతనం, చోరీ వంటి నేరాలు జరగకుండా ముందు గానే నిరోధం ఏర్పడుతుంది. ప్రజలకు నమ్మకంమీరు ఎక్కడ ఉన్నా మీ ఇల్లు పోలీస్ పర్యవేక్షణలో ఉందనే నమ్మకం కలుగుతుంది..పోలీస్ %-% ప్రజల మధ్య అనుబంధం బలపడుతుంది పోలీసులపై విశ్వాసం పెరిగి, ప్రజలతో సహకారం మరింతగా మెరుగవుతుంది..ఉచిత సేవ ఈ సదుపాయం కోసం ఎటువంటి ఖర్చు ఉండదు. కేవలం రిజిస్ట్రేషన్ చేసుకోవడం సరిపోతుంది. ప్రజలు మీ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని, మీ ఇల్లు భద్రంగా ఉండాలి. మీ ఆస్తికి పోలీస్ రక్షణ కల్పిస్తుందని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు

## నాయకుల పేట నాయక్ ఎస్టి కులస్తులము చేసుకుంటున్న విన్నపాలు




ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ )
ఏలూరు జిల్లా కామవరపు కోట నాయకా కులస్తులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కామవరపుకోట తాసిల్దార్ ఆఫీస్ నందు వంటావార్పుతో రిలే నిరాహార దీక్షలు కొమరం భీం నాయక కులస్తుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతుంది కొమరం భీమ్ కులస్తుల సంఘం ప్రెసిడెంట్ రాంబాబు, జనరల్ సెక్రటరీ గోధుమ మధుబాబు,, ట్రెజరర్ మీనింగ్ నరసింహారావు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు టీవీఎస్ రాజు మేనుగుల దుర్గారావు మొదలు 500 మంది నాయక ఎస్టి కులస్తులు పాల్గొన్నారు

## డీకేట్ భూముల అక్రమార్కుల పై ఉక్కు పాదం మోపిన. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామ రెవెన్యూ పొలంలో వైసీపీ వాళ్ల ఆరు ఎకరాలు పట్టాభూమి ఉంటే దానికి అనుకొని ఉన్నటువంటి డీకేటి భూమి సర్వే నెంబరు 247లో సుమారుగా 60 ఎకరాలు పైగా రెండు రోజుల నుంచి మూడు డోజర్స్ పెట్టి చదును చేస్తుండగా ఆ విషయాన్ని పాపిరెడ్డి పల్లె గ్రామ రెవెన్యూ ప్రజలు మన ప్రియతమ ఎమ్మెల్యే గారికి తెలియజేయగా మన ఎమ్మెల్యే గారు తక్షణమే స్పందించి పోలీసు డిపార్ట్మెంట్ గారికి తెలియజేయగా అధికారులు తక్షణమే చదును చేస్తున్న ప్లేస్కు వెళ్లి మూడు డోజర్స్ నీ తీసుకొని వచ్చి స్టేషన్ వద్ద పెట్టడం



జరిగినది ఆ సర్వే నెంబర్లో ఎవరికి గాని ఎలాంటి రికార్డు లేవు ఎలాంటి అసైన్మెంట్లో కమిటీలో కూడా ఆ భూమికి సంబంధించినటువంటి పట్టాలు కూడా ఇవ్వలేదు ఈ భూమి మీద రెవెన్యూ అధికారుల చేత ఒక ఎంక్వయిరీ వేయించి అక్రమార్కుల మీద తగు చర్యలు తీసుకోవలసినదిగా మన ప్రియతమ ఎమ్మెల్యే గారిని కోరడం జరిగినది.

## కడప జిల్లా నూతన ఎస్పీని కలిసిన.... మాజీ టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ కొంకుల రాంబాబు

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన షెల్కే నచికేత్ విశ్వనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బద్వేల్ నియోజకవర్గం మాజీ పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు నియోజకవర్గంలో జరిగే కొన్ని సమస్యల పై చర్చించడం జరిగింది.. అదేవిధంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# నైపుణ్యాభివృద్ధికి వొకేషనల్ విద్యా కోర్సులు

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా దోర్నాల మండలం పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇంటెన్షిప్ అవగాహన

పెద్ద దోర్నాల మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల లోని వొకేషనల్ విద్యార్థులు ఐటీ/ఐటిఈఎస్, అగ్రికల్చర్ ఎలక్ట్రానిక్ ట్రేడ్లలో భాగంగా ఈ నెల( సెప్టెంబర్) 22 .వ.తేది నుండి అక్టోబర్ 1. వ.తేది వరకు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం లో పాల్గొంటున్నారు.



ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం దోర్నాలలోని,సచివాలయం,ఆన్లైన్ సెంటర్(సిఎస్ సి), డిజిటల్ వర్క్స్,ఫోటో షాప్,ఫ్లెక్సీ ప్రింటింగ్, మీ సేవ , ఫెర్టిలైజర్ ఎలక్ట్రానిక్ సేల్స్ మరియు సర్వీస్ షాప్స్ నిర్వహించుచున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు డిజిటల్ వర్క్ లు,ఆధార అవగాహన,ఆన్లైన్ వర్క్ లు, ఫెర్టిలైజర్స్ఎలక్ట్రానిక్ స్పేర్స్ పని తీరుపై ప్రత్యక్ష అవగాహన, డేటా ఎంట్రీ,వంటి వాటిలో నైపుణ్యం పొందిన వారికే శిక్షణ అందించడం జరుగుతుంది.ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం లో 10 .వ.తరగతి , విద్యార్థులు పాల్గొని అవగాహన పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శ్యామ్ ప్రసన్న తాంజలి గారు, ప్రకాశం జిల్లా వి.సి. స్కిల్టీ మురళి సార్, పి.ఆర్.ఎస్.ఐ.ఎం ఐటీ ఒకేషనల్ ట్రైనర్ సయ్యద్ నాయబ్ రసూల్ గారు, అగ్రికల్చర్ టి. నరేష్ , ఎలక్ట్రానిక్ ఎన్. కార్తీక్ , తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలంరాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి దసరా సెలవులు ప్రారం భమైనందున తల్లిదండ్రులు తమ పిల్లలు వ్యక్తిగతంగా లేదా స్నేహితులలో కలిసి ఈతలకు వెళ్లాలని ప్రయత్నాలు చేస్తారని,కావున పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెద్ద దోర్నాల ఎస్సై వి . మహేష్ తెలిపారు...!

మండలంలో మరియు నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్ననేపథ్యంలో చెరువులకు కుంటలకు వర్షపునీరు భారీగా చేరిందని తద్వారా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, పిల్లలు ఈ సమయాల్లో వాగులలో చెరువులలో ఈత కొట్టేందుకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జీయస్టీ స్థానిక ఉత్పత్తి రంగానికి ఊతం

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
వికసిత్ భారత్-2047 సాధనే లక్ష్యంగా ఆత్మనిర్భర్ భారత్ కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీయస్టీ సంస్కరణలు ఊతమిస్తాయని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ బెనిఫిట్ ఇస్తూ, జియస్టీ 4 శ్లాబుల నుంచి 2 శ్లాబులకు పరిమితం చేయబడిందని, దీని వలన రాష్ట్రం లోని ప్రతీ కుటుంబానికి సుమారు రూ. 15,000/- ఆదా అవుతుందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్క వర్గానికి జీఎస్టీ పండుగ వచ్చిందని, 375 రకాల వస్తువులపై ధరలు తగ్గింపుతో జీఎస్టీ పన్ను సంస్కరణలు అమలులోకి రావడం భారతదేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పదవులు ముగుస్తున్న ప్రారంభోత్సవానికి నోచుకోని ప్రజా ప్రతినిధుల భవనం



తొట్టంబేడు,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సంవత్సరాల గడుస్తున్న ప్రజా ప్రతినిధులు ఎంపీపీ,జడ్పిటిసిల నాయకుల కోసం ప్రభుత్వ , ధనం లక్షలు వెచ్చించి నిర్మించారు.అయితే భవనము ప్రారంభ దశ నుండే ఈ భవన నిర్మాణం బిల్లుల సకాలంలో రాకపోవడంతో కాంట్రాక్టర్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 100% భవన నిర్మాణం పనులు పూర్తి అయ్యాయి కానీ అధికారులు గోడౌను వలె ఉపయోగించుకుంటున్నారు. పనులు పూర్తయినప్పటికీ నీటి సదుపాయం పనులు పెండింగ్లో ఉందని సమాచారం ఉన్నది. అయితే ఎంపీపీ,జడ్పీటీసీలు పదవి కాలం దాదాపుగా ముగుస్తున్నప్పటికీ ఈ కూటమి ప్రభుత్వంలో అయినా నూతనంగా ఏర్పడే ఎంపీపీ, జడ్పిటిసి ప్రజా ప్రతినిధులకైనా అయినా ఈ భవనంలో పరిపాలన సాగిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నాయకులు,అధికారులు చొరవ తీసుకొని నీటి సదుపాయాన్ని కల్పించి ప్రజా ప్రతినిధుల భవనాన్ని త్వరలోనే ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# పొలం పిలుస్తుంది కార్యక్రమం

త్రిపురాంతకం మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్): త్రిపురాంతకం మండలంలోని దూపాడు మరియు నడిగడ్డ గ్రామాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరమణ మరియు మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రమణ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. పంట వేసిన ప్రతి రైతు పంటల నమోదు తప్పనిసరిగా చేపించుకోవాలని చెప్పారు. పంట నమోదు చేసుకున్న వారికే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏదైనా నష్టం వాటిల్లితే ప్రభుత్వం ద్వారా వచ్చే ఇన్పుట్ సబ్సిడీలకు అర్హులని తెలిపారు.అలాగే నడిగడ్డ గ్రామంలో ఉల్లి, మిరప పంటలను పరిశీలించటం జరిగింది. మిరపలో పంటలో రసం పీల్చే పురుగులను గమనించారు, రసం పీల్చే పురుగు నివారణకు ముందస్తు చర్యగా క్లోప్రైరిపాస్ 5మిలీటర్ నీటిలో వేసుకుని పిచికారీ చేసుకున్నట్లు అయితే కొంత వరుకు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు, అదే విధంగా మండల వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉధృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గుంటి అచ్యుత రావు,పెద్ద మస్తాన్ వలి మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :23.09.2025న దోర్నాల మండలం లోని ఎగువ చెర్లోపల్లి మరియు చిలకచర్ల గూడెం లో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామం లో సాగు చేసిన మిరప పంట ను సందర్శించి యూరియా అవుట్ రీచ్ గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే నల్ల పొగాకు పంట ప్రభుత్వం నీ సేదం చేసినది కాబట్టి రైతులు పంట సాగు చేయరాదు. అలాగే మొక్కజొన్న విత్తనం కొరకు సాగు చేసే రైతులు కంపెనీ వారి వద్ద నుండి తప్పనిసరిగా అగ్రిమెంట్ పొందిన తరువాత మాత్రమే పంట సాగు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో %ఝుఝు% శివ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి




నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, సెప్టెంబర్ 23(శుభోదయం న్యూస్) :నల్లచెరువు మండలం కే పూలకుంట గ్రామంలోని ఉప సర్పంచ్ భర్త బయప్ప (50) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి మంగళవారం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు రూ. 10వేలు ఆర్థిక సాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసాయ కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ కన్వీనర్ రఫీ, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, నియోజకవర్గ పంచాయతీరాజ్ కన్వీనర్ అక్బర్, సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ గోవింద్ రెడ్డి, మండల కార్యదర్శి సలీం, మైనార్టీ కన్వీనర్ ఫయాజ్, మైనార్టీ నాయకులు బషీర్, తాజుద్దీన్, వాల్మీకి రవి, కృష్ణ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.



# జివ్వలదిన్నెలో స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్

బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం పరిధిలోని జువ్వలదిన్నెలో వైద్య ఆరోగ్య శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగాస్వస్త్ నారిస్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భవతులకు పౌష్టికాహారం అందజేయడంజేసి,గర్భాశయ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, నోటి క్యాన్సర్ కి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రక్తదానం, అవయవదానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.పై కార్యక్రమంలో గ్రామ పెద్దలు కడియాల. గోవిందయ్య, సర్పంచ్ మామిడి గోవిందయ్య, కుర్రు. బాలకృష్ణ, కుర్రుకొండయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిత్యప్రశాంతి, హెల్త్ సూపర్ వైజర్ వసంత, ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్ హైమవతి, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యసిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియుగ్రామ ప్రజలు పాల్గొన్నారు. స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లోభాగంగాబుధవారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఏనుగుల బావి గ్రామం నందు , మరియు మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 4:00 వరకు ముంగమూరులో నిర్వహించనున్నట్లువైద్యాధికారి డా.రామకృష్ణ తెలిపారు.

# జువ్వలదిన్నెలో ప్రధానమంత్రి సేవా పక్షోత్సవాలు



బిట్రగుంట (శుభోదయం న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగానిర్వహిస్తున్న సేవ పక్షోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ సచివాలయం నందు బిజెపి మండల అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్ మరియు సేవాపక్షోత్సవ కమిటీ సభ్యులు ఉచితవైద్య శిబిరంనిర్వహించారు. నెల్లూరు జై భారతి వైద్యశాలవైద్యుల బృందంచే నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాలాద్రి, జిల్లా ట్రెజరర్ మరియు మండల ఇంచార్జ్ సి.వి.సి సత్యం, సేవా పక్షోత్సవ కో కన్వీనర్ మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నూకసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, గూపి కృష్ణ యాదవ్, పసుపులేటి సూర్య, కొండూరు పోలయ్య, మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, గోవిందరాజు,సముద్రాల వెంకటేశ్వర్లు, ఆవుల అరుణ్ కుమార్, అంకయ్య , కొండూరి పార్వతమ్మ, మారు బోయిన శ్రీనివాసులు, ఎల్లంగారి మోహన్, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# పిఎం నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిభిరం



చీరాల, (శుభోదయం న్యూస్): పిఎం నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ చీరాల మరియు రెడ్ క్రాస్, చీరాల బ్రాంచ్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలొ బిజెపి బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ మాట్లాడుతూ,అనేక మందికి సకాల%శీ%లో వైద్య%శీ%, రక్త%శీ% లభించక ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తదాన కార్యక్రమాలు నిరంతరం చేయడం ద్వారా సమాజానికి మేలు చేకూరుతుందని, ఇందులో రెడ్ క్రాస్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపేరు.

త్వరలో జనసేన పార్టీ ద్వారా రక్త దాన కార్యక్రమం రెడ్ క్రాస్ ద్వారా చేపట్టానున్నట్లు జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు తెలిపారు.రెడ్ క్రాస్ ద్వారా రక్త దానం చేసేవారికి ప్రత్యేక సదుపాయాలు వున్నాయని, రెడ్ క్రాస్ రక్త దాతలకు ప్రభుత్వ ఉద్యోగాలలో గ్రేస్ మార్కులు ఇవ్వడం తో పాటు వీసా మంజూరులో ప్రాధాన్యత ఉంటుందని, మొత్తం 22 మంది రక్త దానం చేశారని రెడ్ క్రాస్ చైర్మన్ బూదరాజు శశి కిరణ్ తెలిపారు. రక్త దాతలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ రక్త దాన శిబిరం లొ డా. వీర రాఘవయ్య ఆధ్వర్యంలోని రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వైద్య సేవలు అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలొ రెడ్ క్రాస్ ఏం.సి సభ్యులు ఎస్. పవన్ కుమార్, డాక్టర్ తాడివలస కుమార్, త్రోవగుంట అబ్దుల్, ఏ. పూర్ణ చంద్రరావు, సంస్థ కార్యదర్శి జి.ఏ.వి. ప్రసాద్, బి.వి. సుబ్బారావు, ఉపాధ్యక్షురాలు తేజస్వి,చీరాల జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు బిజెపి నాయకులు సత్యవతి కాకపర్తి ,గొల్లప్రోలు కాళిక ,తడవర్తి చంద్ర శేఖర్, వేముల వెంకటేష్,మేడికొండ భరణి రావు ,డాక్టర్ తాడివలస దేవరాజు ,తడవర్తి రఘునాథ్, శంకర శెట్టి నాగేశ్వరరావు ,కాకుమాను సుబ్బా రావు, గోలి సాయి ,తెల్లకుల అయ్యప,బక్క మనోహర్ రెడ్డి,అవ్వరు హనుప్రసాద్, ఉలిచి సతీష్ బాబు, రాజేష్ వైష్ణవ్, వుటుకూరి శ్రీమన్నారాయణ, మున్నం శ్రీనివాస్ రెడ్డి ,కోటి గోపి , పాల్గొన్నారు.

# జీలిగుమిల్లీ మండలంలో ఉద్రిక్తత వాతావరణం



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో పలు గ్రామాల పరిధిలో నిర్మించే ఆయుధ కర్మాగారానికి గ్రామస్తులు వ్యతిరేకం అంటూ వెలసిన పోస్టర్లు.144 సెక్షన్ అమలులో ఉందంటూ పోలీసుల హెచ్చరికలు...
హెచ్చరికలు దాటుకొని ర్యాలీ గా వెళ్ళేందుకు ప్రయత్నం చేసిన వారిని అడ్డుకున్న పోలీసులు...
పోలీసులకి, గ్రామస్తుల మధ్య తీవ్ర వాగ్వాదం.

# సరళీకృత జీఎస్టీ పేద, మధ్య తరగతి ప్రజల జీవనానికి సౌలభ్యం

## -కోలా ఆనంద్ కుమార్

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాలతో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో స్థానిక, బేరివారి మండపం వద్ద నుంచి నాలుగు మాడా వీధులలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు,గాలిగోపురం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజల జీవన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సరళీకృతం కేంద్ర ప్రభుత్వం చేయడం జరిగిందని అన్నారు,. నిత్యావసర వస్తువులు, పేదలకు, విద్యార్థులకు ఉపయోగ పడే వస్తువులుపై 0%,5%గా మరియు 18% మరియు పాపం వస్తువులు, లగ్జరీ వస్తువులు పైన 40% స్లాబ్ లుగా సంస్కరణలు చేయడం జరిగిందని కోలా ఆనంద్ తెలిపారు.దీంతో ప్రజల్లో కొనుగోలు శక్తీ పెరగడం వల్ల మార్కెట్ పుంజుకుని దేశ ఆర్థిక వ్యవస్థ వేగవంతమవుతుందని చెప్పారు.ఈ సంస్కరణలు ప్రజలకు ప్రాణవాయువు లాంటివని,స్వదేశీ వస్తువులు తయారీకి ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశ ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తాయని కోలా ఆనంద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ బీడీ బాలాజీ,రాష్ట్ర



సభ్యులు కండ్రిగ ఉమ,జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,మురళి, హరి తదితరులు పాల్గొన్నారు.

# నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలు చేయొద్దు - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం మదకవారిగూడెంలో నిర్మాణం కాబోయే నేవీ ఆయుధ డిపోపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ముందడుగులు వేస్తోందని, ఈ క్రమంలోనే ఆయుధ డిపో ప్రాజెక్ట్ నిర్మాణం కాబోతుందని . అయితే, ఈ నిర్మాణం గిరిజన చట్టాలు, గిరిజన మనుగడకు విఘాతం కలిగిస్తుందని కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మొద్దని అన్నారు

డిపో స్థాపనతో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

ప్రాంతం మొత్తం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంది.

ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు లభిస్తాయి.

ప్రత్యేక పాఠశాలలు, విద్యా వసతులు ఏర్పడతాయి

“ఇది కేవలం ఆయుధాలను నిల్వ ఉంచే డిపో మాత్రమే, ఎటువంటి తయారీ యూనిట్ కాదు. ప్రజలు అపోహలకు లోను కాకుండా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి” అని ఎమ్మెల్యే బాలరాజు స్పష్టం చేశారు.అలాగే, గతంలో ఈ ప్రాజెక్ట్ వేరే ప్రాంతానికి వెళ్లే పరిస్థితి ఏర్పడగా, ఎంపీ పుట్టా మహేష్ కృషితో జీలుగుమిల్లి మండలానికే ఈ ప్రాజెక్ట్‌ను తీసుకురావడంలో సఫలమయ్యామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# ఐఎన్టియుసి నేత బాబర్ ను కలిసిన కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): ఐఎన్టీయూసీ జాతీయ నాయకుడు బాబర్ సలీం పాషా ను ఎన్టిపిసిలో అతడి నివాసం లో మంగళ వారం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు.చెన్నూర్ నుండి హైదరాబాద్ కు వెళు తున్న మంత్రి కార్మిక నేత బాబర్ సలీమ్ పాషా యోగ క్షేమాల ను అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమం లో ఆరెపల్లి రాజేశ్వర్, కొంద్ర వెంకటేష్, కిష్టన్న, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కును పంపిణీ చేసిన బొజ్జల.రిషితారెడ్డి

తొట్టంబేడు రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : మండలంలోని లింగంనాయుడుపల్లి గ్రామానికి చెందిన కె.శివకుమార్ యాక్సిడెంట్ అయ్యి హాస్పిటల్ పాలయ్యారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ళ.మునిరాజనాయుడు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల.వెంకటసుధీర్ రెడ్డికి తెలియజేశారు. వెంటనే ఆయన



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 4 లక్షల 76 వేల రూపాయలు మంజూరు చేసి చెక్కును ఆయన సతీమణి రిషితారెడ్డి శివకుమార్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో శంకర్ నాయుడు,గంధం శ్రీనివాసులు, బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 54 కోట్లతో మాచుపల్లి, ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై వంతెన నిర్మాణ కొరకు ప్రతిపాదనలు

## -ఆర్ అండ్ బి ఏ ఈ, రామాంజనేయులు

సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మాచుపల్లి ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై నూతన వంతెన నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి 54 కోట్లతో ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఆర్ అండ్ బి ఏ ఈ రామాంజనేయులు తెలిపారు సిద్ధవటం మండలంలోని మాచుపల్లి పెన్నా నది వద్ద మంగళవారం ఆర్ అండ్ బి ఏ ఈ రామాంజనేయులు మాట్లాడుతూ వంతెన నిర్మాణంపనుల కొరకై రాష్ట్ర ప్రభుత్వానికి 54 కోట్లతో ప్రతిపాదనలు పంపుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1న రాజంపేట పర్యటన సందర్భంగా



బ్రిడ్జి నిర్మాణ కొరకై మాచుపల్లి గ్రామ నివాసి మల్లు వెంకట సుబ్బారెడ్డి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో ఉన్నత అధికారులు ఆదేశాలతో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వానికి 54, కోట్లతో ప్రతిపాదన పంపుతున్నామని తెలిపారు టిడిపి నేత మల్లు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ సిద్ధవటం మండల ప్రజల చిరకాలకోరిక నెరవేర్చమని ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆగస్టు 1న గ్రీవెన్స్%శ్రీ% లో ఫిర్యాదు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి అర్జీ ఇచ్చిన 23 రోజులకు అధికారులను పంపించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల ప్రజలకు చెప్పిన వాగ్దానం త్వరలో అమలైతుందని సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో , మల్లు చిన్న పిచ్చిరెడ్డి, అన్నా రెడ్డి ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై మహేందర్‌ను కలిసిన బీజేపీ నాయకులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రానికి నూతనంగా బదిలీ పై వచ్చిన ఎస్సై మహేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు నాగెళ్ల సాయికిరణ్,కార్యదర్శి మల్లెల యోగేష్,ఉపాధ్యక్షులు నూకల రాము,వడ్ల బస్వరాజ్, హన్మండ్లు, యువ మోర్చా అధ్యక్షులు వినీష్,నాయకులు సాయిబాబా,ప్రవీణ్, పండరి,సత్యనారాయణ పాల్గొన్నారు.

# వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): దసరా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.దీనిలో భాగంగా రెండో రోజు బ్రహ్మచారిణి దేవి అలంకరణ లో శ్రీ ఏడు గంగమ్మ అమ్మవారు వేదం గ్రామంలోని దక్షిణ కాళికాదేవి అమ్మవారు గాయత్రీదేవి అలంకరణ ,భాస్కర్ పేట శ్రీచాముండేశ్వరి ఆలయంలో భవాని మాత అలంకరణ,బజారు వీధిలోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరి ఆలయంలో గర్భరక్షాంబికాదేవి అలంకారం,పానగల్ లోని పొన్నలమ్మ అమ్మవారు లలితాదేవి అలంకరణ, బీపీ అగ్రహారం లోని చిన్న గంగమ్మ గుడిలో



గాయత్రిదేవి అలంకరణ,బీపీ అగ్రహారం లోని పెద్ద గంగమ్మ ఆలయంలో వెండి కవచ శ్రీ గంగమ్మ దేవి అలంకరణ,బహదూర్ పేట లోని శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో నాగపూసనీ దేవి అలంకరణ తో దర్శనమిచ్చారు. అశేష భక్త జనం పాల్గొని వివిధ అమ్మవారి దేవాలయాల్లో దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు తీసుకొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

## -హాజరైన తెదేపా నాయకులు

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, సెప్టెంబర్ 23(శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ,తెదేపా మండల కన్వీనర్ రాజశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వస్థ్ నారీ స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 116 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.12మంది గర్భవతులకు,11మంది కిషోర బాలికలకు వైద్య చికిత్సలు నిర్వహించారు.అనంతరం సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది పోషకాహార శిబిరాన్ని ఏర్పాటు చేసి వాటి విలువలను సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఈఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ హరిత, మండల తెదేపా సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, బార్ బషీర్ అహ్మద్, నాగభూషణ్ నాయుడు,మాబు సాబ్,సింగల్ విండో అధ్యక్షుడు వెంకటరమణ, వైద్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం

## -,జనరల్ సెక్రటరీ షేక్ కరిముల్లా



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) :కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, ఏ.పీ.సీ.సీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో తడ టౌన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉమ్మడి రాష్ట్ర నీటిపారుదల శాఖ బోర్డు అఫ్ డైరెక్టర్ అర్జున గురుమూర్తి,కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా సెక్రటరీ రాజేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజుద్దీన్ వారి సూచనల మేరకు ఓట్ చోర్ గద్దె ఛోడ్ నిరసన కార్యక్రమం మంగళం వారం నిర్వహించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ,భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చి నటువంటి రాజ్యాంగ విరుద్ధంగా దొంగ ఓట్ల గెలుపుతో పరిపాలన చేస్తున్నారని రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజల ఓటు హక్కులను హరించి వేస్తున్నారని ఎన్నికల కమిషనర్ కి రాహుల్ గాంధీ మీడియా ముందర అనేక రాష్ట్రాలలో కొన్ని లక్షల దొంగ ఓట్లను సాక్షాధారాలతో మీడియా ముందర రాహుల్ గాంధీ బయటపెట్టిన ఇంతవరకు సమాధానం చెప్పలేదని చెప్పారు.భారత దేశ ప్రజల ముందు బయట పెట్టాలని దొంగ ఓట్లతో గద్దె ఎక్కిన నరేంద్ర మోడీ గద్దె దిగే వరకు మన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు మొదలవుతాయని హెచ్చరించారు.నరేంద్ర మోడీ ,ఓటు దొంగ గద్దె దిగు ఓట్ చోర్ గద్దె ఛోడ్ అను నివాదంతో నిరసన కార్యక్రమం చేపట్టి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని సంతకాలను పెట్టడం జరిగిందని తెలిపారు.

# బీర్కూర్ అంగన్వాడీ కేంద్రం లో పోషకాహార మాసోత్సవాలు

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో లోని 4 వ నంబర్ గల అంగన్వాడీ కేంద్రం లో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సౌభాగ్య మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలకు పలు సూచనలు చేశారు. గర్భిణిగా ఉన్నప్పుడు రక్తహీనం రాకుండా బలమైన ఆహారం తీసుకోవాలని ఆకుకూరలు గుడ్లు మాంసపు కృతులు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాలు తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పండగ బతుకమ్మ మహోత్సవాలు నిర్వహించారు. మండల సిడిపిఓ సౌభాగ్య మరియు సూపర్వైజర్ సుమలత ఆధ్వర్యంలో రంగురంగుల పూవులతో బతుకమ్మ పేర్చి సెంటర్ ముందు బతుకమ్మ ఆడి పండగ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో 4 వ నంబర్ సెంటర్ ఇంచార్జ్ లలిత,శివజోతి,నాగమణి, సాగరిక,వనిత తదితర మండల టీచర్లు పాల్గొన్నారు




# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, సెప్టెంబర్ 23(శుభోదయం న్యూస్) : జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని సంబరంగా స్వాగతించిన ప్రజలు,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి మండల బీజేపీ అధ్యక్షుడు కమ్మల వేమనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని సంజీవ్ పల్లి గ్రామంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు,మధ్యతరగతి వారికి ఉపశమనం కలిగించే విధంగా వస్తువులపై జీఎస్టీ తగ్గింపు అమలు చేయడం పట్ల జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపాల్, చలపతి, అంజి,నరేష్,శివ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.